తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 276 పేజీలు - 6 మంగళవారం 27 ఆగస్టు 2024

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు ప్రాధ్యాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- త్వరలోనే మరో 35వేల ఉద్యోగాల భర్తీ
- విద్యార్థుల వల్లనే తెలంగాణ పోరాటం
- నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం త్వరలోనే యూనివర్సిటీల్లో విసిల నియామకం
- తెలంగాణ అభివృద్ధే మా లక్ష్యం అన్న సిఎం
- సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ
- సచివాయంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ వెల్లడి

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయం లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు..ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. వివరాలు 2లో

అద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

- సుసంపన్నమైన లద్దాఖ్ నిర్మాణమే లక్ష్యం
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 26: కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.అమిత్ షా.. 'సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ వివరాలు 2లో

కాంగ్రెస్ అంటేనే మొండిచేయి చూపడం

రుణమాఫీపై మరోమారు కెటిఆర్ విమర్శలు

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: రైతు రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్ నేతల ఆరోపణలు ఆగడం లేదు. పూర్తి రుణ మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్తున్నారు. కానీ రుణమాఫీ ఓ బోగస్ అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇప్పటికే ఈ పథకంపై అనేక విమర్శలు చేశారు. ఇంకా రైతులకు పూర్తిగా మాఫీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల వివరాలు 2లో

అసెంబ్లీ స్పీకర్ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ సోషల్ మీడియా అకౌంట్ ను హ్యాక్ చేశారు కొంత మంది జాదూగాళ్ళు.. ఆయన ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసి అసభ్య కరమైన వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. ఈరోజు ఉదయం నా వ్యక్తిగత అకౌంట్ ట్విట్టర్ కొంత సమయం హ్యాకింగ్ అయిందని పేర్కొన్నారు. మా టెక్నికల్ టీం ఈ విషయాన్ని గమనించి వెంటనే తగిన చర్యలు తీసుకుని తిరిగి సెట్ చేశారని వెల్లడించారు. నా X హ్యాకింగ్ అయిన సమయంలో నా అకౌంట్ లో వచ్చిన వీడియోలు పోస్ట్ లకు నాకు సంబంధం లేదని తెలియజేస్తున్నాను అంటూ చెప్పారు.

కవిత బెయిల్‌పై నేడు సుప్రీంలో విచారణ

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళ వారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఆమె ఇటీవలే తీవ్ర అస్వ స్థతకు గురికాగాఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మార్చి 15వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది..

చెరువుల ఆక్రమణలను వదిలేది లేదు

తెలంగాణ వ్యాప్తంగా గుర్తించి చర్యలు ఆధారాలతో ఎవ్వరైనా ఫిర్యాదు చేయొచ్చు హైడ్రా చర్యలను సమర్థించిన మంత్రి పొన్నం

కోల్‌కతా వైద్యురాలి పాత్యాచారం

- పాలీగ్రాఫ్ పరీక్షలో భిన్న కథనాలు
- తాను వెళ్లేవరకు మరణించిన స్థితిలో డాక్టర్
- నిందితుడు సంజయ్‌రాయ్ వెల్లడించినట్లు కథనాలు

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- రానున్న రోజుల్లో భారీ వర్షాలకు ఛాన్స్

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని.. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 27న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. 28న ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 29, 30 తేదీల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

నేడు యాదాద్రికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 27వ తేదీన యాదాద్రి పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలక్ష్మీనరసింహ స్వామికి గవర్నర్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రిలో మంగళవారం బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తుల బ్రేక్ దర్శన సమయం ఉదయం 10 గంటల నుంచి ఉదయం 10.30 గంటలకు మార్చినట్లు పేర్కొన్నారు. అంతరాలయ దర్శన సమయం ఉదయం 9.30 నుంచి ఉదయం 10 గంటలకు మార్చినట్లు తెలిపారు. యాదాద్రి పుణ్యక్షేత్రంలో ప్రతి మంగళవారం స్థానికులకు అంతరాలయ దర్శనం కల్పిస్తున్న సంగతి తెలిసిందే.

కాంగ్రెస్ అంటేనే మొండిచేయి చూపడం

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాల్లో నగదు వేసినట్లు గొప్పలు చెప్పుకుంటుందని మండిపడు తున్నారు. తాజాగా రుణమాఫీ అంశంపై కేటీఆర్ మరోసారి స్పందించారు. రుణమాఫీ అయిన రైతులకన్నా కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అన్నివిధాలా అర్హత ఉన్నా ఎందుకు మాఫీ కాలేదో చెప్పేవారు లేరంటూ ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ' కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు పంట సీజన్లు గడిచినా రైతుభరోసా ఇంకా షురూ చెయ్యలేదు. జూన్‌లో వేయాల్సిన రైతు భరోసా ఆగస్టు దాటుతున్నా లబ్దిదారుల ఖాతాల్లో వెయ్యలేదు. కౌలు రైతులకు ఇస్తానన్న రూ.15వేలు ఇంకా ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు రూ.12వేల హామీ ఇంకా అమలే చెయ్యలేదు. కాంగ్రెస్ అంటేనే మొండి చెయ్యి చూపించే పార్టీ అని మరోసారి తేలిపోయిందని అన్నారు.

బండ్లగూడ స్కూల్ కూల్చొద్దని వినతి

- కావాలంటే నాపై బుల్లెట్ల వర్షం కురిపించండి

- హైడ్రా చర్యలపై అక్బరుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడలో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్ కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అని అక్బరుద్దీన్ సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇతరులు కబ్జా చేసిన భూముల గురించి ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. సీఎం రేవంత్.. మీకు దమ్ముంటే ఆ నిర్మాణాలు కూల్చివేయాలని ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నారు. పాతబస్తీలో చెరువులు కబ్జాకు గురయ్యాయని బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి గుర్తుచేశారు. ఆ కబ్జాలు తొలగించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని అడిగారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ కాలేజీ నిర్మించారని గుర్తుచేశారు. ఆ కాలేజీని కూలుస్తారా అని అడిగారు. మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ పార్టీ సఖ్యంగా ఉంటోంది. ఈ క్రమంలో ఓవైసీ కాలేజీని కూలగొడతారా అని మహేశ్వర రెడ్డి ఛాలెంజ్ చేశారు. మహేశ్వర రెడ్డి కామెంట్ చేశారో లేదో.. ఆ వెంటనే అక్బరుద్దీన్ ఓవైసీ స్పందించారు. దయచేసి ఆ స్కూల్ కూల్చొద్దు అని కోరారు. పేద విద్యార్థుల ఆ పాఠశాల వరం లాంటిదని కోరారు. కొందరు కావాలనే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ వైరంతో తాము నిర్మించిన స్కూల్ కూల్చాలని కోరడం సరికాదు. వేలాది మంది విద్యాబుద్ధులు నేర్చుకునే స్కూల్ నేలమట్టం అయితే వారి బంగారు భవిష్యత్ నాశనం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కావాలంటే నన్ను టారగెట్ చేయండి.. అవసరమైతే బుల్లెట్ల వర్షం కురిపించాలని అక్బరుద్దీన్ కోరారు. కొందరు మాపై కక్షగట్టి మరి నోటీసులు ఇస్తున్నారు. మా విద్యా సంస్థలను కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ కూల్చినా కుతుబ్‌మినార్ కంటే ఎత్తైన భవనాలు నిర్మిస్తాం. 40 వేల మంది విద్యార్థులకు ఉచితవిద్య అందజేస్తున్నాం. నాపై కక్ష ఉంటే నన్ను కాల్చండి.. నాపై దాడులు చేయండి. నేను చేస్తున్న మంచి కార్యక్రమాలను మాత్రం అడ్డుకోవద్దు అని' అక్బరుద్దీన్ ఓవైసీ సూచించారు. తాజాగా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. రాయదుర్గం సర్వే నంబర్ 3, 4, 5, 72లోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన భవనాలను కూల్చివేస్తున్నారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చర్యలు చేపట్టారంటూ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమ ఇళ్లను కూల్చవద్దంటూ ఆందోళనకు దిగారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతల పర్వం సాగుతోంది.

గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు సక్రమం... సందర్శించిన సీతక్క...

తొలి అక్షరం/ములుగు జిల్లా, ఆగస్టు 26: గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క.. లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం. మంగళవారం జిల్లాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన సందర్భంగా జిల్లా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను మంత్రి సీతక్క సోమవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఎస్పి షభరిష్ లతో కలిసి గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సును సందర్శించారు. గవర్నర్ బసచేసే అతిథి గృహంతో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించే స్థలాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామప్ప రామప్ప దేవాలయం, హరిత కార్టేజిలు, బండ్ సుందరీకరణఏర్పాట్ల పనులను మంత్రి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గవర్నర్ నూతనంగా నియామకమైన అనంతరం మొదటి పర్యటన ములుగు జిల్లాకు రావడం చాలా సంతోషకరమని మంత్రి తెలిపారు. మొదటిసారిగా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని , మొదటగా జిల్లాకు చేరుకొని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కొద్ది సమయం విశ్రాంతి తీసుకుంటారని అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా లోని పలు సమస్యలపై అభివృద్ధి పనులపై సమావేశంలో పాల్గొంటారని , సమావేశం ముగిసిన అనంతరం ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప

దేవాలయం సందర్శిస్తారని , అనంతరం భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లోని కోటగులను సైతం సందర్శిస్తారని తెలిపారు. అక్కడి నుంచి గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలోని లక్నవరం సరస్సును సందర్శించి రాత్రి లక్నవరం సరస్సు ఐలాండ్ లో బస చేస్తారని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాకు మొదటిసారి వస్తున్న గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలుకాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకునే గవర్నర్ కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకుపలు సూచనలు చేశారు. మొదటిసారి వెనుకబడ్డ ములుగు జిల్లాలో పర్యటించడం ద్వారా జిల్లాకు కావలసిన అభివృద్ధి పనుల్లో వారి సహాయ సహకారాలు ఉండాలని ఆశిస్తున్నామని , టూరిజం జిల్లాను మరింత అభివృద్ధి చెందేలా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ మరియు జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)దుక్కల్లాగా ఉన్న బావ, బామర్థులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులు గా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రెటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈపథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. 'చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపి రఘురామిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.ద

అద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

(మొదటి పేజీ తరువాయి)ఫలాలు మెరుగ్గా అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని రాసుకొచ్చారు. 2019లో అప్పటి ఎన్డీయే ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఒకటి జమ్మూకశ్మీర్ అయితే మరొకటి లద్దాఖ్. అప్పట్నుంచి లద్దాఖ్ ప్రాంతంలో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఈ ప్రాంతం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటుంది. తాజా నిర్ణయంతో జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం స్పందించారు. లద్దాఖ్ ప్రజలకు మంచి పాలన అందించేందుకు ఇది ఒక మంచి అవకాశం ఆయన చెప్పారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఫలాలు కిందస్థాయి వరకూ చేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లద్దాఖ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ ఓ ట్వీట్ చేశారు.

చెరువుల ఆక్రమణలను వదిలేది లేదు

- తెలంగాణ వ్యాప్తంగా గుర్తించి చర్యలు
- ఆధారాలతో ఎవ్వరైనా ఫిర్యాదు చేయొచ్చు
- హైడ్రా చర్యలను సమర్థించిన మంత్రి పొన్నం

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలో హైడ్రా చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతల పై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.. ముందు రాజధాని నగరంలో, తరువాత అన్ని జిల్లాల్లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయో వివరాలు సేకరించి వాటిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం నుండి వాతావరణాన్ని పరిరక్షించుకోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి గతంలో ఉన్న చెరువులకు ప్రభుత్వ లెక్కలకు రికార్డులకు అనుగుణంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు, గతంలో ఇక్కడ చెరువు ఉండే అని తెలిసిన వారు స్థానికులు ఎవరైనా పోలీసు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే పని.. చెరువుల పరిరక్షణ స్థానికులదేనని అన్నారు. ప్రభుత్వానికి ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పారు. హైడ్రాకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది.. ప్రభుత్వం చేస్తున్న పనిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగింది అంటే న్యాయ స్థానాలు ఉన్నాయని అన్నారు. చెరువుల పరిరక్షకులు అందరూ ఎక్కడెక్కడ అక్రమణకు గురయ్యాయో వాటి ఆధారాలు సంబంధిత అధికారులకు ఇవ్వాలన సూచించారు. 33 జిల్లాల్లో ఎక్కడైనా గ్రామాలు, మండలాలు,పట్టణాలు, మున్సిపాలిటీ చెరువులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాల్లో మీకు ఉన్న అవగాహన, ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకురండని పిలుపునిచ్చారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం

- పాలీగ్రాఫ్ పరీక్షలో భిన్న కథనాలు
- తాను వెళ్లేవరకు మరణించిన స్థితిలో డాక్టర్
- నిందితుడు సంజయ్‌రాయ్ వెల్లడించినట్లు కథనాలు



తొలి అక్షరం/కోల్‌కతా,ఆగస్టు 26: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి ఇటీవల పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో ఉండగా అక్కడే ఈ లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇందులో నిందితుడు ఏం చెప్పారన్న వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే, పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుడు అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న ఈ దారుణం వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే సివిక్ వాలంటీర్ అయిన సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ అనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ఆధారాలు చూపించి నప్పుడు.. ఆ సమయంలో తాను అక్కడ లేనని నిందితుడు చెప్పాడట. అంతేగాక, తాను సెమినార్ హాల్‌కు వెళ్లేసరికి వైద్యురాలు అప్పటికే చనిపోయి ఉందని, భయంతో తాను అక్కడి నుంచి పారిపోయానని సంజయ్ చెప్పినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. కాగా.. వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడింది తానేనంటూ అంతకు ముందు కోల్‌కతా పోలీసుల ఎదుట నిందితుడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్యబృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతీ నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే లేనట్లు కన్పించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సీబీఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే, ఆ తర్వాత అతడిని కోర్టులో హాజరుపర్చగా.. సంచలన ఆరోపణలు చేశాడు. తానే తప్పు చేయలేదని, కావాలనే తనను ఇందులో ఇరికించారని న్యాయస్థానంలో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్టు విడుదల

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను సోమవారం ఉదయం బీజేపీ పార్టీ విడుదల చేసింది. 44 మందితో మూడు దశలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతకు 15 మంది, రెండో విడతకు 10 మంది, మూడో విడతకు 19 మంది అభ్యర్థిత్వాలను బీజేపీ ఖరారు చేసింది. జమ్ము కశ్మీర్‌లో మూడు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలి విడత, 25న రెండో విడత, అక్టోబర్ 1న మూడో విడత ఎన్నిక లునిర్వహించనుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ స్థానాల సంఖ్య 90కి పెరిగింది. 2014లో చివరిసారిగా జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను జమ్ముకు తొల గించి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రప్రభుత్వం విభజించింది. నాటి నుంచి అసెంబ్లీ ఎన్నికలను నిర్వ హించలేదు. ఈసీ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ సిద్ధం అయింది. ఈ నేప థ్యంలో మూడు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ నోటిఫికేషన్ ఇచ్చింది. జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం రోజున బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కీలక సమావేశం జరిగింది. ప్రధాని మోడీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో జమ్ముకశ్మీర్ అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. మిగిలిన సీట్లపై తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకోనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ముఖాలను బీజేపీ బరిలోకి దింపి తమ అదృష్టాన్ని పరిక్షించుకోనుంది. జమ్ముకశ్మీర్‌లోని 90 అసెం బ్లీ స్థానాల్లో 60 నుంచి 70 స్థానాల్లో పోటీ చేయాలని ఈ సమావేశంలో నిర్ణ యించినట్లు సమాచారం. బీజేపీ సీఈసీ సమావేశం ముగిసిన తర్వాత ప్రధాని మోడీ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జమ్ము కశ్మీర్ ఎన్నికల వ్యూహం, రాష్ట్రంలో ప్రధాని ర్యాలీలపై చర్చించారు. ఎన్నికల అం శాలు, ప్రచార వ్యూహాలపై చర్చలు జరిగాయి. మరో వైపు కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య సీట్ల సర్దుబాటు జరుగుతోంది..

మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు

తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు26: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన నరుకుడు యాకమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మృతురాలు చిత్రపటానికి పూలు చల్లి నివాళు లర్పించినైనది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించ నైనది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు....

తొలి అక్షరం/గోదావరిఖని,ఆగస్టు26: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకాని స్థానిక 8వ కాలనీలోని శ్రీవాణి పాఠశాలలో చిన్నారులు గోపిక, రాధ కృష్ణ వేషాధారణలతో అందరిని అలరించారు మరియు కృష్ణుడి పాఠలకు చిన్నారులు నృతడి ప్రదర్శనలు ఇచ్చారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని చాలా అనందించారు.. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సార్ లక్ష్మణ్ కుమార్ , (ప్రిన్సిపాల్ మేడమ్ మానస ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అశోక్ సార్, సంధ్య టీచర్, లక్ష్మి టీచర్, శారద టీచర్, శారద టీచర్, శైలజ టీచర్, కవిత టీచర్, సోఫియా టావర్, లత టిచర్, (స్రవంతి టీచర్, సంధరి హవర్, రసన్న టీచర్, పోషకులు పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు26: మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలకు విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల అవతారంలో ప్రత్యేక ఆకర్షగా నిలిచారు. అలాగే పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన జనతా ట్రస్ట్ మిత్రులు

తొలి అక్షరం/నర్సంపేట,ఆగస్టు26: నియోజకవర్గం లోఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన కాసుల లక్ష్మణ మూర్తి అనారోగ్య కారణంతో మృతి చెందగా దహన సంస్కారాలు చెయ్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి దహన సంస్కారాల ఖర్చుల కు రూ.7వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జనతా ట్రస్ట్ మిత్రు లు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్ రెడ్డి,శీలం సత్య నారాయణ,వజినపెల్లి విజయ్,కొంకిన యశ్వంత్,కనపర్తి సతీష్,ఆరేల్లి వేణు,అచ్చ దయాకర్,గుడిపూడి రాధ కృష్ణా,బుడిద ముఖేష్,ఈసం లక్మి నారాయణ తదితరులు.

నేడు డయల్ యువర్ డిపో మేనేజర్



తొలి అక్షరం/పరకాల, ఆగస్టు 26 : పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు (మంగళవారం) మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమము నిర్వహించబడునని, కావున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్: 7382926174 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని పరకాల డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- బీఆర్ఎస్ రైతులను రెచ్చగొడుతూ రాద్దాంతం చేస్తున్నారు

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి

తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు26: రైతుల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా "రైతు రుణమాఫీ" ప్రక్రియలో భాగంగా మూడు విడతలో రూ. 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసిన సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతూ రాద్దాంతం చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ అందని రైతులు తమ వివరాలను సంబంధిత మండల నోడల్ అధికారులకు అందజేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు ఇంట సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలి

- గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్

తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు26: మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో ఏర్పాటు చేయబడిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడి ఎన్నిక విషయమై సమావేశా ఏర్పాటు జరిగింది రాబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో చెన్నారావుపేట యువ జన కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో ఉన్న బండి హరీష్ ని భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు చిందం కుమార్ విజ్ఞప్తి చేసారు. యూత్ ఎలక్షన్స్ లో భాగంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధక్షులు రూపిక శ్రావణ్ కుమార్,యువజన నాయకులు మాదారపు చరణ్ కుమార్ పాల్గొని చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో యూత్ సభ్యులందరికి ఐవైసీ ఏపిపి మెంబర్ షిప్ గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బల పరిచిన అభ్యర్థి బండి హరీష్ ని 35 ఏళ్ల లోపు ఉన్న యువకులు ఓటు హక్కును వినియోగించుకోని ఆన్లైన్ విధానం లో నెంబర్ 4 మీద ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,మాజీ సర్పంచ్ మాధారపు భాస్కర్,మాజీ సర్పంచ్ చంద్రయ్య,గణేష్, రాజు,చిన్న సోమయ్య,తాడేం ప్రభాకర్,మల్లం వేణు, కుక్కల అశోక్, ప్రణయ్, రఘు, ప్రవీణ్, రామకృష్ణ, ప్రశాంత్,యకాంతం, రాజు,కార్తీక్,అరుణ్, రాకేష్,అఖిల్, శేఖర్,అజయ్,ప్రేమ్,కరుణాకర్,అనిల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌతమీ విద్యానికేతన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు26: మండల కేంద్రంలోని స్థానిక గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకలు పురస్కరించుకొని పాఠశాల కర స్పాండెంట్ అనంతల మురళీధర్ మరియు ప్రధాన అధ్యాపకురాలు అనంతుల కల్పన పాల్గొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మకు సంబంధించినటువంటి పలు కథనాలను పిల్లలకు వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు కృష్ణుడు,గోపికల వేష ధారణలతో పాఠశాలలో పండగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు కల్పన మాట్లాడుతూ....శ్రీ మహావిష్ణువు దశావతాల్లో ఒకటైన కృష్ణుడి అవతారం అని శ్రీకృష్ణుడు సమస్త మానవాళికి సంబంధించిన ఎన్నో మంచి బోధనలు గీతా ద్వారా అర్జునునికి హితాన్ని బోధించడం జరిగింది. ఈ బోధనలు నేటికీ మనం మన సమాజంలో వింటూ ఉంటూ భగవద్గీత మనిషిని సరైన ధర్మ మార్గంలో నడిపించడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని మానవాళికి మార్గదర్శకంగా ఉంటుంది అని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ మురళీధర్ మాట్లాడుతూ..కృష్ణుడు జన్మించిన శ్రావణమాసం కృష్ణపక్షం అష్టమి రోజు కావడం వలన ఈ రోజునుకృష్ణాష్టమిగాజరుపుకుంటాం అని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థికి మన సంస్కృతి సభ్యత భావాలను విద్యార్థి దశ నుంచే నేర్చుకోవాల్సినటువంటి అవసరం ఎంతో ఉందని ప్రస్తుత సమాజానికి ఇది చాలా అవసరమ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యా యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యాశాల

తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు26: దంతాలపల్లి మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గుండాగాని భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగినటువంటి సభ్యత్వ నమోదు కార్యాశాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేగా పోటీ చేసిన భూక్య సంగీత పాల్గొనడం జరిగింది. ప్రతి బూతుకు సభ్యత్వ నమోదు ఉండేటట్టుగా అదేవిధంగా 10బూత్ కేంద్రంగా శక్తి కేంద్రంలో దానికి ఒక్కొక్క బూతుకు సహ ప్రముఖ మరియు ఇన్చార్జి ఉండేటట్టుగా ప్రతి ఒక్క బూతుకు 200 సభ్యత్వ నమోదు చేయాలని కోరారు. జిల్లాలోని దంతాలపల్లి మండలం మొదటి స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ ప్రముఖు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శోభను,ఉపాధ్యక్షులు బండి నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మహంకాళి సురేష్,బూత్ అధ్యక్షులు సత్యనారాయణ,మధు రెడ్డి,మధు, లింగస్వామి,రమేష్,రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

తొలి అక్షర/పర్వతగిరి,ఆగస్టు26: పర్వతగిరి మండలం జమలపురం గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రావు,శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ....ప్రజా ప్రభుత్వంలో హరిజన గిరిజన గూడల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముందువస్నాల్లో ఉన్నాయని మండలంలోని పలు గ్రామాల్లో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు అందుతున్నాయని ఈ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షే పథకాలు తీసుకొస్తున్నారని మన శాసనసభ్యులు కేఆర్ నాగరాజు బడుగు బలహీన ప్రాంతాలకు అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా మన ఎమ్మెల్యే పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ రావు మాట్లాడుతూ..ప్రజా సంక్షేమం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపడతామని అనిల్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా కనకయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్,మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్,అలీ,సోమవారం మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య,బండి సాయిలు,బాల మల్లేశం,కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో అవినీతి లేని పరిపాలన యువతతోనే సాధ్యం

- ధరం సోత్ దస్రు నాయక్

తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు26: రిజర్వేషన్లు అనుకూలిస్తే గ్రామాల్లో యువత ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందాలని భావిస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చి ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని నేటి యువత కోరుకుంటుంది. యువత తీసుకునే నిర్ణయాలతో ప్రజల జీవితాలలో వెలుగు తీసుకురావచ్చు అని యువత గ్రామాలలో అభివృద్ధి చేయవచ్చు ప్రజాస్వామ్యంలో ప్రజలను పరిపాలించేవారు. అవినీతి లేని పరిపాలన నేటి యువతతోనే సాధ్యమని గ్రామాల్లోని ప్రజలు భావిస్తున్నారు. ప్రజాసేవే లక్ష్యంగా స్థానిక ఎన్నికల బరిలో నిలబడుతానని వచ్చే ఎన్నికలలో ప్రజలు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అది ఒక్క యువతతోనే సాధ్యమని అన్నారు.

2 లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు వర్తింపజేయాలి

- కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాని విజయవంతం చేయండి

- సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు26: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ షరతులు లేకుండా సాంకేతిక లోపాలను ప్రభుత్వమే పరిష్కరించి ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా కార్యాలయం వద్ద రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని బ్యాంకర్లతో మంత్రులు జిల్లా స్థాయి అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ నగదును వెంటనే రైతులకు ఇవ్వాలని పలు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ధర్నా నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు మంగళవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద కు చేరుకోవాలని మండల రైతులకు ఆయన పిలుపునిచ్చారు.

ఆకెరు ఆనకట్ట గేట్లు ధ్వంసం చేసిన కూడా అధికారులు పట్టించుకోరా..?

- మండలంలో ఇరిగేషన్ అధికారులు ఉన్నారా? లేరా? - రైతులు హరికోస పడుతుంటే కనికరం లేని అధికారులు - గత ప్రభుత్వం పట్టించుకోక పోగా నేటి ప్రభుత్వం అయినా పట్టించుకుంటారా? - తీవ్ర అవస్థలు పడుతున్న రైతులు

తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు26: ఆకెరు ఆనకట్ట గేట్లు ధ్వంసం చేసి రోజులు గడుస్తున్న నేటికీ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామంలో ఇటీవల చోటుచేసు కుంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్ములవంచ ఆకెరు చెక్ డ్యామ్ ఆనకట్ట రెండు గేట్లను దుండగులు ధ్వంసం చేశారు.దీంతో చెక్ డ్యామ్ లోని నీరంతా వృథాగా దిగువకు పోతోంది. నీరంతా కిందికి పోతే ఇసుక అక్రమ రవాణాకు సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు వ్యాపారులు ఇలా గేట్లను ధ్వంసం చేస్తున్నారని ఆకెరు పరివాహక రైతులు ఆరోపించారు. 1964లో ఈ ఆనకట్ట నిర్మించగా, గతంలో కూడా అనేకసార్లు గేట్లను ధ్వంసం చేయడంతో పంట పొలాలకు సాగునీరు లేక ఇబ్బందులు పడ్డామని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉంటే ఇరిగేషన్ అధికారులు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని ఆకేరు పరివాహక ప్రాంత రైతులు వాపోతున్నారు.కనీసం మండలంలో ఇరిగేషన్ అధికారులు ఉన్నారా? అనే అనుమానం రైతుల్లో కలగడం తీవ్ర చర్చనీయాంశమైంది.పంట పొలాలకు నీరు లేక రైతులు అరిగోస పడుతుంటే ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందని రైతులు వాపోతున్నారు.సంబంధిత అధికారులు చెప్పిన పట్టించుకోవడంలేదని నీరంతా దిగవకు వెళ్లి భూగర్భ జలాలకు అడుగంటుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఇసుక వ్యాపారులు గేట్లు ధ్వంసం చేయగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మరమ్మతులు చేపట్టి నీరు అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదుచేస్తాం

- యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

- మద్యం మత్తులో చిత్తు కవాదు: ఎస్సై చిర్ర రమేష్ బాబు

తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు26: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై చిర్రరమేష్ బాబు హెచ్చరించారు.సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పర్యటించి,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... యువత వ్యసనాలకు దూరంగా వుండాలని ,మద్యం మత్తులో చిత్తు కాకుండా బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని సేవిస్తే చట్ట ప్రకారం చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.గంజాయి సేవించరాదని వ్యసనాలకు బానిసలుగా మారి ఈజీ మనీ కోసం లోన్ యాపులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు.ఇతర అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని,మండలంలో పలు ప్రదేశాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టి వాహనాల్లో గంజాయి అక్రమ బెల్లం పిడిఎస్ రైస్ వంటి అక్రమవ్యాపారాలుకొనసాగకుంట కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.అందులో భాగంగానే వాహనాల తనిఖీ నిరంతర ప్రక్రియగా చేపట్ట నున్నట్లు వెల్లడించారు.

ఘనంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య డా. నజీర్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు..

● ఎంపీ డా. కడియం కావ్య డా. నజీర్ దంపతుల వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 26 : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డా. నజీర్ ల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమకొండ లోని ఎంపీ నివాసంలో జరిగిన వేడుకల్లో ఎంపీ దంపతులకు మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్పగుచ్చం అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిబ్బంది, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య డా. నజీర్ దంపతులు కేక్ కట్ చేసారు.

ఘనంగా మదర్ తెరిసా జన్మదిన వేడుకలు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు26: ప్రజా సేవకురాలు ప్రపంచానికే సేవా గుణాన్ని నేర్పిన ఆదర్శమూర్తి మదర్ తెరిసా అని సామాజిక, సహాయక కార్యకర్త పదముత్తుం కిరణ్ కుమార్ కొనియాడారు మదర్ తెరిసా 114వ జయంతిని పురస్కరిం చుకొని సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ...మదర్ థెరీసా ఆగస్టు 26 1910 లో ఇగోస్లేవియా లో జన్మించారు సేవా దృక్పథంతో భారతదేశంలోని కలకత్తా లో, 1950 లో మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించారు.భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ,పేదలకు రోగగ్రస్తులకూ, అనాథలకూ,మరణశయ్యపై ఉన్నవారికీ ఎన్నో సేవలు అందించారు.మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, రోగులకు పేద ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ప్రపంచానికే గర్వకారణమైన మాతృమూర్తి మదర్ తెరిసా అని గుర్తు చేశారు మదర్ తెరిసా జయంతి సందర్భంగా స్కూల్ పిల్లలకు వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జాగటి ప్రసాద్ రావు, శకుంతల టీచర్, జాగటి ప్రదీప్,పదముముత్తుం సామెల్, ఉండేటి ధర్మరాజు,ఆనందరావు,నూక తోటి సాల్మన్, జాగటి మరియమ్మ,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణాష్టమి రోజున రాధాకృష్ణునిగా తాత మనవరాలు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు26: మండల కేంద్రంలో ని శ్రీకృష్ణుని జన్మాష్టమిన ఓ సరదా సన్నివేశం చోటు చేసుకుంది.రాధా కృష్ణులుగా తాత మనుమరాలు వేషధారణను ధరించి కుటుంబ సభ్యులతో పాటు నెక్కొండ సోషల్ మీడియా మాధ్యమాలలో అలరించడం జరిగింది.వివరాల్లోకి వెళితే నెక్కొండలో పట్టణంలోని మధు ఫొటోస్ స్టూడియో యాజమాని అతని తండ్రి మరియు తన తమ్ముడి కుమార్తె రాధా కృష్ణుల వేషధారులతో అలరించడం జరిగింది అంతే కాకుండా అంత పెద్ద వయసు కలిగినటువంటి వ్యక్తి శ్రీకృష్ణుడి వేషధారణ మరియు తన చిన్ని మనవరాలు వేషం చూస్తే చాలా ముచ్చటగా అనిపించిందని చర్చించుకుంటు.పెద్ద వాళ్లు చిన్నపిల్లల సంతోషం కోసం ఎంతకైనా దిగి వస్తారు ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉంటారనేది ఈ యొక్క ఘటనతో అర్థం చేసుకోవచ్చు అని చర్చించుకుంటూ సరదాగా సరదాగా నవ్వు కుంటున్నారు.

అర్బన్ మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా దుకుంట్ల విజయ శ్రీనివాస్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు26:తొర్రూర్ అర్బన్ మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా దుకుంట్ల విజయ శ్రీనివాస్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సంధ్భంగా ఆమె మాట్లాడుతూ...తనకు అవకాశం కల్పించిన బీజేపీ తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు అలిసేరి రవిబాబు కి తన నియమానికి సంహకరించిన మానుకోట జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొలువుల శంకర్,పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్ తొర్రూర్ రూరల్ అధ్యక్షులు కస్తూరి పులెందర్,తొర్రూర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవీందర్ కి కృతజ్ఞతలు బీజేపీ పార్టీని పటిష్టపరిచేందుకు మహిళ మోర్చా ను బలోపేతం చేసేందుకు కృషి చేసి పార్టీ ఇచ్చే కార్యక్రమంలో మహిళలు పాల్గొనేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

నెక్కొండ మండల కేంద్రంలో గణపతి ఉత్సవాల ఏర్పాట్లు

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు26: మండల కేంద్రంలోని యువత యూత్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రం తాసిల్దార్మరియు అంబేద్కర్, సెంటర్లో గణపతి నవరాత్రుల ఏర్పాట్లకు భూమి పూజ చేసిన టి పిసిసి సభ్యుడు యువత యూత్ గౌరవ అధ్యక్షుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కేంద్రంలో యువత యూత్ సుమారుగ 30 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులను గ్రామస్తుల సహాయ సహకారాలతో వారి శక్తి కొద్ది నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు ఇప్పటినుండి ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో యువత యూత్ అధ్యక్షుడు శ్రీరంగం సంపత్,యువత యూత్ సభ్యులు మొడెం సురేష్,గంధం సుధాకర్,చల్లా శ్రీపాల్ రెడ్డి,మెరుగు విజయ్,మహమ్మద్ అన్వర్,కుసుమ చెన్నకేశవులు, పేరాల ఉపేందర్,కొల్లు హరిప్రసాద్,కొల్లు రామచంద్రారెడ్డి,జీజుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు26: విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయవలసిన అవసరం ఉందని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు.సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అటహాసంగా నిర్వహించారు.శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కృష్ణుని పాటలపై డాన్సులు చేస్తూ సందడి చేశారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో విద్యార్థులు పోటీపడుతూ ఉట్టి కొట్టారు.పాఠశాల కరస్పాండెంట్ నిట్ట లాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయులు అనురాధ, దుర్గా,ప్రియాంక,మంజుల,జ్యోతి ప్రధాన్,విలాస్,షీలా, స్రవంతి, నిర్మల, వనజ, సునీత, శ్వేత,రేణుక,పల్లవి, విజయ, దుర్గేశ్వరి, వసంత, ఇందిరా, వసుంధర,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ మున్సిపల్ బీజేపీ ఓబిసి మోర్చా అధ్యక్షులుగా చెన్నోజు విజయ్ కుమార్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),ఆగస్టు26: తొర్రూర్ అర్బన్ మున్సిపల్ బీజేపీ ఓబిసి మోర్చా అధ్యక్షులు గా చెన్నోజు విజయ్ కుమార్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడు తూ...తొర్రూర్ అర్బన్ మున్సిపల్ ఓబిసి మోర్చా అధ్యక్షులు గా తనకుఅవకాశం కల్పించిన బీజేపీ తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు అలిసేరి రవిబాబు కి తన నియమా నికి సంహరించిన మానుకోట జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు వై, వెంకటేశ్వర్లు కి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి కి జిల్లా కార్యదర్శి తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొలువుల శంకర్ కి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్ కి తొర్రూర్ రూరల్ అధ్యక్షులు కస్తూరి పులెందర్ కి తొర్రూర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవీందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ ఓబిసి మోర్చా పటిష్టపరిచేందుకు ఓబిసి మోర్చాను బలోపేతం చేసేందుకు కృషి చేసి పార్టీ ఇచ్చే కార్యక్ర మంలో ఓబిసి లు పాల్గొనేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

అంగరంగ వైభవంగా శీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు26:మండలంలోని జయపురం,రామన్నగూడెం, పెదనాగారం తోపాటు వివిధ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా పలు సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వినేష్ ఫొగట్‌కు బంగారు పతకం

పారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హత వేటుకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫొగట్‌కు ఎట్టకేలకు భారీ ఊరట లభించింది. ఆమెకు బంగారు పతకం లభించింది. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని హర్యానాలోని సర్వ్ ఖాప్ పంచాయత్ గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేసింది. ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల రెజ్లింగ్ విభాగంలో వినేష్ ఫొగట్ ఫైనల్స్ వరకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. తుదిపోరులో అమెరికాకు చెందిన రెజ్లర్ సారా హిండెట్రాండ్‌ను ఢీ కొట్టాల్సి ఉండగా.. బౌట్ ఆరంభానికి కొన్ని గంటల ముందు డిస్ క్వాలిఫై అయ్యారు. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఫొగట్ అనర్హత వేటుకు గురయ్యారు. ఫలితంగా ఒక్క పతకం కూడా దక్కించుకోలేకపోయారు. నిజానికి ఫైనల్స్‌లో ఓడిపోయినా కూడా రజత పతకం ఖాయం అయ్యేదే. శరీర అదిక బరువు కారణంగా ఒలింపిక్స్ గేమ్స్ నుంచే వైదొలగాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారామె. ఇప్పుడు ఖాళీ చేతులతో స్వదేశానికి రావాల్సి వచ్చింది. తనపై పడిన అనర్హత వేటుపై వినేష్ ఫొగట్ న్యాయపోరాటం చేశారు. ఆమె తరఫున భారత ఒలింపిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్‌ను ఆశ్రయించింది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ విధి విధానాలు, నిబంధనలను పరిశీలించిన కోర్టు అనర్హత నిర్ణయాన్ని సమర్థించింది. దీనితో కోర్టులో కూడా ఆమెకు ఊరట లభించలేదు. ఈ పరిస్థితుల్లో భారత్‌కు తిరిగి వచ్చిన వినేష్ ఫొగట్‌కు హర్యానా ఖాప్ పంచాయత్ బంగారు పతకంతో గౌరవించింది. 30వ పుట్టినరోజు నాడు ఆమెకు ఈ మెడల్‌ను అందజేసింది. ఖాప్ పంచాయత్ తన సొంత నిధులతో దీన్ని తయారు చేయించింది. ఈ పతకంపై ఒలింపిక్స్ సింబల్, 2024 అనే అక్షరాలను ముద్రించింది. దీనిపై వినేష్ ఫొగట్ స్పందించారు. తన సొంత ఊరిలో, సొంత మనుషుల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందాన్ని ఇస్తోందని అన్నారు. అంతకుమించి హర్యానా ఖాప్ పంచాయత్ తనకు బంగారు పతకాన్ని బహూకరించడం చిరస్మరణీయంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.

హిస్టరీ క్రియేట్ చేసిన బంగ్లాదేశ్

- పాకిస్థాన్ జట్టును ఓడించి బంగ్లా

సొంతగడ్డపై పాకిస్థాన్ క్రికెట్ జట్టును ఓడించి బంగ్లాదేశ్ హిస్టరీ క్రియేట్ చేసింది. టెస్టుల్లో ఫస్ట్ టైం పాకిస్థాన్ జట్టుపై విజయాన్ని నమోదు చేసింది. అంతేకాదు పాకిస్థాన్ జట్టును తమ సొంత దేశంలో 10 వికెట్ల తేడాతో ఓడించిన టీమ్‌గా బంగ్లాదేశ్ రికార్డుకెక్కింది. పాకిస్థాన్ జట్టులతో ఇప్పటివరకు బంగ్లాదేశ్ 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా 12 మ్యాచ్‌ల్లో ఓడింది. ఇందులో 6 ఇన్నింగ్స్ తేడాతో పరాజయం పాలైంది. ఒక మ్యాచ్ డ్రా అయింది. తాజాగా రావల్పిండిలో పాకిస్థాన్‌పై దక్కిన విజయం టెస్టుల్లో బంగ్లాదేశ్‌కు ఇది అతిపెద్ద గెలుపు. 2022లో మౌంట్ మౌంగనుయ్‌లో న్యూజిలాండ్‌పై 8 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ విజయం సాధించింది. ఓవరాల్‌గా ఛేజింగ్‌లో ఆరో విజయం. టెస్టుల్లో బంగ్లాదేశ్ ఛేదించిన అతిస్వల్ప లక్ష్యం (30 పరుగులు) కూడా ఇదే. మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన 565 పరుగులు.. టెస్టుల్లో బంగ్లాదేశ్‌కు మూడో అతిపెద్ద స్కోరు. ఇక విన్నింగ్ టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌కు హయ్యస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్ స్కోరు కావడం విశేషం. ప్రత్యర్థి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాక బంగ్లాదేశ్ టెస్టులో విజయం సాధించడం ఇదే తొలిసారి. ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాక ఓడిపోవడం పాకిస్థాన్‌కు ఇది నాలుగోసారి కావడం గమనార్హం. పాకిస్థాన్ చివరిసారిగా 2016లో ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌తో జరిగిన టెస్టులో ఓటవి చవిచూసింది. ఆ మ్యాచ్‌లో 443/9 స్కోరు వద్ద పాకిస్థాన్ తన తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ ఇప్పటి వరకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, పాకిస్థాన్, జింబాబ్వే, ఐర్లాండ్, వెస్టిండీస్, శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్లపై విజయాలు నమోదు చేసింది. అత్యధికంగా జింబాబ్వేను 8 సార్లు ఓడించింది. వెస్టిండీస్‌పై 4 పర్యాయాలు, న్యూజిలాండ్‌పై రెండుసార్లు గెలిచింది. మిగతా టీములపై ఒక్కోసారి విజయం సాధించింది. సౌతాఫ్రికా, ఇండియాపై మాత్రం బంగ్లాదేశ్ ఇంకా విజయాలు సాధించలేదు. బంగ్లాదేశ్ ఇదే జోరు కొనసాగిస్తే ఈ టీముల మీద కూడా గెలుస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

రోహిత్‌పై వీడని సస్పెన్స్..



ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం కోసం ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. డిసెంబర్ చివర్లో ఆటగాళ్ళ వేలం జరగనుండగా%ా% వచ్చే వారంలో బీసీసీఐ రిటెన్షన్ కు సంబంధించి నిబంధనలు ఖరారు చేసే అవకాశముంది. అయితే ఇప్పటికే పలు ఫ్రాంచైజీలు తమ రిటైన్షన్ జాబితాపై తర్జనభర్జన పడుతున్నాయి. దీనిలో భాగంగా ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకునే ప్లేయర్స్ పైనే అందరి దృష్టి ఉంది. తమ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను ముంబై రిటైన్ చేసుకుంటుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. హార్దిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించిన తర్వాత హిట్ మ్యాన్ ముంబై జట్టులో అంత సౌకర్యంగా లేదని వార్తలు వస్తున్నాయి. రోహిత్ ను రిటైన్ చేసుకోవడంపై ముంబై కూడా ఇంకా నిర్ణయానికి రాలేదని సమాచారం. కాగా ముంబై రిటైన్ చేసుకునే ఆటగాళ్ళ జాబితాను చూస్తే కెప్టెన్ హార్దిక్ పాండ్యాను కొనసాగించడం ఖాయమని చెప్పొచ్చు. గత సీజన్ లో జట్టును సమర్థవంతంగా నడిపించలేకపోయినప్పటికీ పాండ్యాపై ముంబైకి నమ్మకం తగ్గలేదని తెలుస్తోంది. అలాగే స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ ను కూడా రిటైన్ చేసుకునే అవకాశముంది. సూర్యకుమార్ కు జట్టు పగ్గాలు అప్పగిస్తారన్న వార్తలు వస్తుండగా.. కోల్ కతా ఫ్రాంచైజీ ట్రేడింగ్ కోసం అతన్ని సంప్రదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ముంబై అతన్ని వదులుకునే అవకాశాలు లేనట్టే. ఇక హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మను కూడా ముంబై రిటైన్ చేసుకోవడం ఖాయం. తిలక్ వర్మ గత సీజన్ లో 400కు పైగా పరుగులు చేసి ముంబై విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఇక స్టార్ పేసర్ జస్ప్రీత్ బూమ్రాను కూడా ముంబై వదులుకునే అవకాశాలు కనిపించడం లేదు.

వరుస విజయాలతో ఫైనల్ రేసులోకి ఇంగ్లాండ్

వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేస్ రసవత్తరంగా సాగితోంది. వరుస విజయాలతో భారత్ దాదాపుగా ఫైనల్ బెర్తు ఖాయం చేసుకోగా మరో ప్లేస్ కోసం హెూరాహెూరీ పోటీ నెలకొంది. తాజాగా వరుస విజయాలతో ఇంగ్లాండ్ ఫైనల్ రేసులోకి తిరిగొచ్చింది. నెల రోజుల క్రితం ఏడో స్థానంలో నిలిచిన ఇంగ్లిష్ జట్టు ఇపుడు టాప్-4లోకి దూసుకొచ్చింది. స్వదేశంలో ఇటీవల వెస్టిండీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లండ్.. శ్రీలంకపై తొలి టెస్టులో అయిదు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఆసీస్ , కివీస్ జట్లకు టెన్షన్ మొదలయింది.న్యూజిలాండ్.. భారత్‌తో మూడు, శ్రీలంకతో రెండు టెస్టులు ఆడనుంది. శ్రీలంక సిరీస్‌ను కైవసం చేసుకుని, టీమిండియాను ప్రతిఘటిస్తే కివీస్ తన పర్సంటేజ్‌ను మెరుగుపర్చుకుంటుంది. ఇక భారత్‌తో అయిదు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ చిత్తుగా ఓడితే రెండో స్థానాన్ని కోల్పోవాల్సి వస్తుంది. మరోవైపు ఇంగ్లండ్.. శ్రీలంకతో సిరీస్ ముగిసిన అనంతరం పాకిస్థాన్‌తో మూడు టెస్టులు ఆడాల్సి ఉంది. లంక, పాక్‌లపై ఓటమెరుగకుండా సత్తాచాటితే ఇంగ్లండ్ రెండో స్థానానికి చేరే అవకాశం ఉంది. 2023 నుంచి 2025 వరకు జరుగనున్న టెస్టు మ్యాచ్‌ల విజయాల శాతం ప్రకారం డబ్ల్యూటీసీ ఫైనల్‌కు రెండు జట్లు అర్హత సాధిస్తాయి.

చెత్తగా ఓడినా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుకుంటున్నారు..

- పాక్ క్రికెటర్లపై మాజీలు ఫైర్!

బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో పాకిస్తాన్ ఓడిపోయిన విషయం తెలిసిందే. అతి విశ్వాసంతో తొలి ఇన్నింగ్స్‌ను 448/6 వద్ద డిక్లేర్ చేసిన పాక్.. అందుకు భారీ మూల్యమే చెల్లించుకుంది. పాక్ ఓటమిపై ఆ దేశ మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. మాజీ క్రికెటర్ కమ్రన్ అక్మల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ఆటగాళ్ల కంటే క్లబ్ క్రికెటర్లే మెరుగ్గా ఆడతారని ఎద్దేవా చేశారు. చెత్తగా ఓడి కూడా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుతూ ఎలా ఉండగలిగారో తనకు అర్థం కావడం లేదన్నారు. పాక్ క్రికెట్ పూర్తిగా అపహాస్యమైందని అక్మల్ పేర్కొన్నారు. కమ్రన్ అక్మల్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ%ా% 'మహ్మద్ రిజ్వాన్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా హాఫ్ సెంచరీ చేశాడు. రిజ్వాన్ పరుగులు చేయకుంటే.. పాక్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమిని మూటగట్టుకునేది. గత ఐదేళ్లుగా పాక్ టీమ్ ఏమీ నేర్చుకోలేదు. పసికూన జింబాబ్వేపై కూడా ఓడిపోయారు. గత ఆసియా కప్, వన్డే ప్రపంచకప్‌లో కూడా చెత్తగా ఆడారు. 2024 టీ20 ప్రపంచకప్‌లోనూ అదే పరిస్థితి. పాకిస్తాన్ క్రికెట్ పూర్తిగా అపహాస్యమైంది' అని మండిపడ్డారు.'బంగ్లాదేశ్‌లో అల్లర్లు జరుగుతున్నాయి. ఆ జట్టు ఆటగాళ్లు చాలా కఠిన పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కూడా బంగ్లా బ్యాటర్లు చూపిన తెగువ అద్భుతం. మంచి టెస్టు విజయం ఖాతాలో వేసుకున్నారు. పాక్ క్రికెట్ పతనాన్ని బాహ్య ప్రపంచానికి చెప్పారు. మా బ్యాటర్లు క్లబ్ క్రికెట్‌లో ఆడినట్లు ఆడారు. కాదు కాదు.. క్లబ్ క్రికెటర్లే మెరుగ్గా ఆడతారు. గెలుద్దామనే ఆలోచన మా జట్టులో లేకుండా పోయింది. చెత్తగా ఓడినా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుతూ ఎలా ఉన్నారో అర్థం కావడం లేదు. మమ్మల్ని ఎవరూ అడగరని వారికీ తెలుసు. విజయం సాధించిన బంగ్లాకు నా అభినందనలు' అని అక్మల్ చెప్పారు.

ద్రవిడ్ రికార్డు బద్దలు కొట్టిన జో రూట్!

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు బాదిన మూడో ఆటగాడిగా రూట్ రికార్డుల్లో నిలిచాడు. శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్ రూట్ హాఫ్ సెంచరీ (62 నాటౌట్‌బీ 128 బంతుల్లో, 2 ఫోర్లు) చేసి.. ఈ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ రికార్డును బ్రేక్ చేశాడు.టెస్టు క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ (68) అగ్రస్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్ మాజీ క్రికెటర్ శివనారాయణ్ చంద్రపాల్ (66) రెండో స్థానంలో ఉండగా.. రూట్ (64) మూడో స్థానంలో ఉన్నాడు. అలెన్ బోర్డర్ (63), రాహుల్ ద్రవిడ్ (63), రికీ పాంటింగ్ (62) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. మాంచెస్టర్‌లో టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక అర్ధ శతకాలు (8) చేసిన ప్లేయర్‌గా కూడా రూట్ మరో రికార్డు నెలకొల్పాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక 50ం స్కోరు చేసిన ఇంగ్లండ్ ఆటగాళ్ల జాబితాలో రూట్ (10) నాలుగో స్థానంలో నిలిచాడు.

క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గేమ్‌ఛేంజర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తి అయినట్టు తెలుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఈ చిత్రం విడుదలకు సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్‌పై ఎప్పుడు క్లారిటీ వస్తుందా అని డైలామాలో ఉండిపోయిన అభిమానుల కోసం ఆసక్తిక వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. రాంచరణ్ పీఆర్ టీం ప్రకారం గేమ్ ఛేంజర్ ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటివరకు వచ్చిన వార్తలను కొట్టి పారేస్తూ.. తాజాగా ఇచ్చిన సమాచారంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. విడుదల తేదీపై ఇక అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలియడంతో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు అభిమానులు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీలో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నట్టు తెలుస్తోండగా.. తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుందట. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తున్నాడు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.

చిత్రీకరణ దశలో ముఫాసా': ది లయన్ కింగ్'

- తెలుగు ట్రైలర్‌లో ముసాఫాకు మహేశ్ డబ్బింగ్

ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కిస్తున్న 'ముఫాసా': ది లయన్ కింగ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో కీలకమైన ముఫాసా పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పారు. అప్పుడప్పుడు ఈ చల్లని గాలి.. నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే అవి మాయమవుతున్నాయని అంటూ మహేశ్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి. అద్భుతమైన విజువల్స్‌తో మహేశ్ డైలాగ్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ మేరకు మహేశ్ ట్వీట్ చేశారు. 'ముఫాసా'కు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై మహేశ్ ఆనందం వ్యక్తంచేశారు. మనకు తెలిసిన, ఇష్టపడే పాత్రకు కొత్త అంకం. తెలుగులో 'ముఫాసా'కు వాయిస్‌ని అందించినందుకు చాలా సంతోసంగా ఉంది. ఈ క్లాసిక్‌కి నేను విపరీతమైన అభిమానిని కావడంతో ఇది నాకెంతో ప్రత్యేకంగా ఉంది' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారీ బ్జడెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు షారుక్‌ఖాన్ , ముఫాసా చిన్నప్పటి పాత్రకు ఆయన తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ అందించారు. ముఫాసాకు అద్భుతమైన వారసత్వం ఉంది. అడవికి అతడే రారాజుగా ఉంటాడు. ఒక తండ్రిగా ఆ పాత్ర నా మనసుకు చేరువైంది. బాల్యం నుంచి రాజుగా ఎదగడం వరకూ ముఫాసా జీవితం ఎలా సాగిందనే విషయాన్నితెఱ సినిమా చెబుతుంది. 2019లో వచ్చిన 'ది లయన్ కింగ్' తర్వాత మరోసారి ఈ పాత్ర కోసం వర్క్ చేయడం ప్రత్యేకంగా ఉంది. మరీ ముఖ్యంగా నా పిల్లలతో కలిసి వర్క్ చేయడం ఆనందంగా అనిపిస్తుందని షారుక్ తెలిపారు. ఇందులోని సింబా

పాత్రకు షారుక్ పెద్ద తనయుడు ఆర్యన్ ఖాన్ వాయిస్ ఇచ్చారు.

నటుడు సిద్ధిఖీ తనపై అత్యాచారం

- రేవతి సంపత్ ఆరోపణలతో సెక్రెటరీ పదవికి రాజీనామా

మలయాళ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కు జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న సీనియర్ నటుడు సిద్ధిఖీ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తనను రేప్ చేశాడంటూ మలయాళ నటి రేవతి సంపత్ సిద్ధిఖీపై ఆరోపణలు చేసింది. అయితే ఈ ఆరోపణలు మాలీవుడ్ ఇండస్ట్రీలో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. దీంతో మలయాళ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ పదవికి రాజీనామా చేసి ఆదివారం తన రాజీనామా లేఖను ప్రెసిడెంట్ మోహన్ లాల్‌కు అందజేశాడు. తనపై వచ్చిన ఆరోపణల కారణంగానే తాను ఈ పదవి నుంచి వైదొలుగుతున్నానని, ఈ పరిస్థితిలో పదవిలో కొనసాగడం సరికాదని ఆయన ధృవీకరించారు. తనపై వచ్చిన ఆరోపణలపై న్యాయ సలహా తీసుకున్న తర్వాత స్పందిస్తానని సిద్ధిక్ తెలిపారు. అయితే రేవతి సంపత్ చేసిన వ్యాఖ్యలపై నటుడు సిద్ధిఖీ కేరళ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రేవతి సంపత్ తనపై తప్పుడు ఆరోపణలను చేస్తుందని కావాలని తన పరువు, మర్యాదలకు భంగం కలిగిస్తుందని.. ఆమె కుట్రలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేరళ డీజీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే సిద్ధిఖీ తనను ట్రాప్ చేసి రేప్ చేశాడంటూ రేవతి సంపత్ ఆరోపించింది. ఒక సినిమా గురించి సిద్ధిఖీ వద్దకు వెళ్లినప్పుడు నాపై అత్యచారం చేశాడు. తనతో పాటు తన స్నేహితులను కూడా లైంగికంగా సిద్ధిఖీ వేధించాడు అంటూ రేవతి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. రేవతి సంపత్ చేసిన వ్యాఖ్యలు మలయాళ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. అయితే మలయాళ ఇండస్ట్రీలో మహిళలపై జరుగుతోన్న వేధింపులపై కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీ ని ఏర్పాటు చేయగా.. ఈ కమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. అయితే ఈ రిపోర్ట్‌కు సంబంధించి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ గత శుక్రవారం ఓ సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఇందులో లైంగిక వేధింపులను సహించేది లేదని, బాధితులకు అసోసియేషన్ అండగా ఉంటుందని జనరల్ సెక్రటరీ సిద్ధిఖీ పేర్కొన్నాడు. అయితే అతడు ప్రకటించిన తర్వాతి రోజే అతడిపైన కూడా ఆరోపణలు రావడం గమనార్హం.

నాకిప్పుడు 59.. మళ్లీ పెళ్లి అంటే కష్టమే

- ఓ ఇంటర్వ్యూలో నటుడు అమీర్ ఖాన్

ఇప్పటికైతే మరో పెళ్లి చేసుకునే ఆలోచన లేదని బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ అన్నారు. తనపై అనేక బాధ్యతలు ఉన్నాయని, అందువల్ల ఇది సాధ్యం కాదేమో అంటూ సెలవిచ్చారు. తన వ్యక్తిగత జీవితంపై ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైవాహిక బంధంపై మాట్లాడారు. నటి రియా చక్రవర్తి నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. ఇందులో రియా అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర విషయాలు తెలిపారు. బంధం ఏదైనా సరే.. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ అనేది ఇద్దరు వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. వివాహ వ్యవస్థ ఇప్పుడు ఎంతో మారింది. వివాహ బంధం సక్సెస్ కావాలంటే ఏం చేయాలని రియా చక్రవర్తి ప్రశ్నించగా.. వైవాహిక బంధానికి సంబంధించి నేను రెండుసార్లు ఫెయిల్ అయ్యాను. కాబట్టి పెళ్లి విషయంలో నా సూచనలు తీసుకోకపోవడం మంచిది. నాకు ఒంటరిగా జీవించడం ఇష్టం ఉండదు. నాకంటూ ఒక భాగస్వామి ఉండాలని కోరుకుంటా. ఒకరితో కలిసి ఉండటం.. ఇష్టాయిష్టాలు, కష్ట సుఖాలు వారితో పంచుకోవడం నాకు ఇష్టం. నా మాజీ సతీమణులు రీనా, కిరణ్‌తో నాకెంతో మంచి అనుబంధం ఉంది. నా దృష్టిలో మేమంతా ఒకే కుటుంబం. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. కాబట్టి వైవాహిక బంధం సక్సెస్ అవుతుందా లేదా అనేది మనం ఎలా చెప్పగలం అని సమాధానమిచ్చారు. అనంతరం, మరో వివాహం చేసుకునే ఆలోచన ఉందా? అని అడగ్గా.. నా వయసు 59 ఏళ్లు. ఇప్పుడు నాకు మళ్లీ పెళ్లి అంటే చాలా కష్టంగా ఉంది. ప్రస్తుతం నాకు ఎన్నో బాధ్యతలు ఉన్నాయి. నా కుటుంబం, పిల్లలు, స్నేహితులతో రీ కనెక్ట్ అయ్యా. నాకెంతో ఇష్టమైన వారితో సంతోషంగా సమయాన్ని ఆస్వాదిస్తున్నా. నన్ను నేను మరింత ఉన్నతంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నానని ఆమిర్‌ఖాన్ అన్నారు. 1986లో రీనాదత్తాను ప్రేమించి పెళ్లాడారు ఆమిర్ ఖాన్. 2002లో విడాకులు తీసుకున్నారు. అనంతరం ఆయన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. 'లగాన్'కు పని చేస్తున్న సమయంలో వీరి మధ్య స్నేహం కుదిరింది. పెద్దల అంగీకారంతో 2005లో వీరి వివాహం జరిగింది. 16 ఏళ్ల వైవాహిక బంధానికి 2021లో వీరిద్దరూ స్వస్తి పలికారు.

డబ్బు, పలుకుబడి,రాజకీయ అండ

- చిత్రసీమలో క్యాస్ట్ కౌచింగ్‌పై గాయని చిన్మయి

మళయాల చిత్రసీమలో క్యాస్ట్ కౌచింగ్‌పై జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్‌పై గాయని చిన్మయి తొలిసారి స్పందించారు. కమిటీ పనితీరును ఆమె ప్రశంసించారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ నిర్ణయం వల్లే ఈ కమిటీ నివేదిక సిద్ధం చేయగలిగిందని చిన్మయి తెలిపారు. రాజకీయ బలం, డబ్బు వల్ల ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిని శిక్షించడం కష్టంగా మారిందని ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అభిప్రాయపడ్డారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటివరకూ ఇలాంటిది ఏ పరిశ్రమలోనూ జరగలేదు. ప్రతీ ఇండస్ట్రీలో ఇలాంటి పరిస్థితులు ఉంటాయనేది బహిరంగ రహస్యం. చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులు సాధారణమని అందరూ భావిస్తుంటారు. ఇలాంటి ఘటన జరిగిందని చెప్పినా నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవడం లేదు. కొన్నేళ్లపాటు కేసు నడుస్తూనే ఉంటుంది. అధికారం, రాజకీయ బలం, డబ్బు వల్ల వారిని శిక్షించడం కష్టతరంగా మారిందని చిన్మయి తెలిపారు. అనంతరం ఆమె తనకు ఎదురైన పరిస్థితులు గుర్తు చేసుకున్నారు. తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించాడని.. అతడి గురించి బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడినందుకు తనకు ఆ పరిశ్రమలో వర్క్ లేకుండా చేశాడని చెప్పారు. కోలీవుడ్‌లో వచ్చిన ఎన్నో చిత్రాల్లో మనసుని హత్తుకునే పాటలు పాడి గాయనిగానే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానూ మంచి పేరు తెచ్చుకున్నారు చిన్మయి. విదేశాల్లో ప్రోగ్రామ్ కోసం వెళ్లినప్పుడు గీత రచయిత వైరాముత్తు తనని వేధింపులకు గురి చేశాడని, ఆయన మంచివాడు కాదని మీటూ వేదికగా ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. అతడు చెప్పిన మాటలు వినసందుకు తన కెరీర్‌పైనే దెబ్బ కొట్టాడని ఆమె గతంలో ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆ పరిశ్రమ చిన్మయిని బ్యాన్ చేసింది. దాదాపు ఐదేళ్ల బ్యాన్ తర్వాత ఆమె ఇటీవల 'లియో'లో త్రిష పాత్రకు డబ్బింగ్ చెప్పారు. దీనిపై ఆనందం వ్యక్తంచేశారు. మూవీ మేకర్స్‌కు ధన్యవాదాలు చెబుతూ పోస్ట్ పెట్టారు.

ఫన్ ఎంటర్‌టైనర్‌గా సుందరకాండ

నారా రోహిత్ హీరోగా వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సుందరకాండ' సందీప్ పిక్చర్ ప్యాలస్ పతాకంపై సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వృతి వాఘని కథానాయిక. సెప్టెంబర్ 6న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసింది. 'నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను' అని నారా రోహిత్ చెబుతున్న డైలాగులు అలరిస్తున్నాయి. ఇటీవల ప్రతినిధి 2 సినిమాతో మంచి విజయం అందుకున్న నారా రోహిత్ మరో క్రేజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సుందరకాండ' వృతి వాఘని కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా సెప్టెంబర్ 6న ప్రేక్షకుల విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు. ఇక టీజర్ చూస్తే.. నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను.. అంటూ తన దరిద్రమైన పాత్రను వ్యంగంగా రివీల్ చేశారు మేకర్స్. నారా రోహిత్ చాలా రోజుల తర్వాత ఫన్ ఎంటర్‌టైనమెంట్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది. శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, కమెడియన్ సత్య, అజయ్,గణెశిష్, అభినవ్ గోమతం, విశ్వంత్, రూపా లక్ష్మి , సునైనా , రఘు బాబు , అమృతం వాసు , అదుర్స్ రఘు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తుండగా.. ప్రదీష్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ.

రోహన్ చిల్లాలే ఎడిటింగ్. ప్రొడక్షన్ డిజైన్: రాజేష్ పెంటకోట.